# గెత్సేమనేలో

## తీవ్రమైన వేదన



# గెత్సెమనేలో తీవ్రమైన వేదన

## THE AGONY IN GETHSEMANE

**R 1801**

www.foodfornewcreature.com

# గెత్సెమనేలో తీవ్రమైన వేదన

## — మే 5, మార్కు 14:32-42; మత్తయి 26:36-46; లూకా 22:39-46; యోహాను 18:1.

**ఆధార వచనం** — "తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?" (యోహాను 18:11)

ఈ పాఠంలోని గంభీరమైన దృశ్యాలను మనం పరిశీలిస్తున్నప్పుడు, భక్తిశ్రద్ధలతో మరియు గాఢమైన కృతజ్ఞతతో పరిశీలిద్దాము; మన ప్రభువు భరించింది మన భారమేనని, మన సమాధానము నిమిత్తమైన శిక్ష ఆయన మీద పడెనని, మరియు ఆయన పొందిన దెబ్బల ద్వారా మనకు స్వస్థత కలుగుచున్నదని గుర్తుంచుకుందాము.

ప్రతి క్రైస్తవునికి ఎంతో సుపరిచితమైన ఈ కథనం, విలువైన పాఠాలతో నిండి ఉంది, ముఖ్యంగా ఆయన కృప ద్వారా ప్రభువు అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నిస్తున్న వారికి ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. మనం గమనించేది ఏమిటంటే (1) తనను అప్పగించే గడియ (hour of betrayal) మరియు తీవ్రమైన శోధన (fierce temptation) సమీపంలో ఉన్నాయని ప్రభువు (master) గ్రహించినప్పుడు, మొదట తన శిష్యులను ఓదార్చి, వారికి సలహా ఇచ్చి, వారితో కలిసి మరియు వారి కోసం ప్రార్థించిన తర్వాత, ఆయనకు కలిగిన తదుపరి బలమైన ప్రేరణ ఏమిటంటే, అవసరమైన సమయంలో సహాయం చేయడానికి కృపను పొందేలా ప్రార్థన మరియు దేవునితో సహవాసం కోసం ఒక ఏకాంత ప్రదేశాన్ని వెతకడం. (2) ఆయనకు తన శిష్యుల పట్ల ఉన్న ప్రేమను మరియు ప్రతిఫలంగా వారి ప్రేమను మరియు సానుభూతిని ఆయన కోరుకోవడాన్ని కూడా మనం

గమనిస్తాము. "ఆయన తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను." మరియు ఆయన వారిని ప్రేమించినందున, మరియు వారు తనను ప్రేమిస్తున్నారని ఆయనకు తెలిసినందున, వారు తనతో పాటు మెలకువగా ఉండి ప్రార్థన చేస్తారని, ఆయన తనతో పాటు ప్రార్థనా స్థలానికి రావడానికి వారిని అనుమతించారు. తనను అప్పగించేవాడు లేదా ద్రోహి తన చివరి ప్రార్థన గడియలో (last hour of prayer) అకస్మాత్తుగా ప్రవేశించకుండా ఉండేందుకు, ఒక రకమైన వెలుపలి కాపలాగా పేతురు, యాకోబు మరియు యోహాను తప్ప మిగిలిన వారందరినీ తోట ప్రవేశ ద్వారం వద్ద విడిచిపెట్టి, ఆయన ఈ ముగ్గురితో ముందుకు వెళ్లారు—ఎవరి ఉత్సాహపూరిత స్వభావాలలో (ardent natures) అయితే ఆయన అత్యంత క్రియాశీలకమైన (most active) మరియు ఓదార్పునిచ్చే సానుభూతిని (consoling sympathy) కనుగొన్నారో ఆ ముగ్గురితో—మరియు, మెలకువగా ఉండి ప్రార్థన చేయమని వారికి ఒక ఆసక్తికరమైన విన్నపం చేసి, ఆయన వారిని విడిచిపెట్టి ఒక రాయి విసిరేంత దూరం ముందుకు వెళ్లారు. ఆయన మూడుసార్లు ప్రార్థన నుండి లేచి,



మానవ సానుభూతిని పొందేందుకు ఆత్మవేదనతో (anguish of soul) వారి వద్దకు తిరిగి వచ్చి, "నా ప్రాణము మరణము కలుగునంతగా మిక్కిలి దుఃఖములో మునిగియున్నది" అని చెప్పారు. అది ఒక దుఃఖం, ఒక తీవ్రమైన వేదన (agony), అది స్వతహాగా స్వల్ప కాలంలోనే ఆయనను పూర్తిగా అలసిపోయేలా చేసింది— అది ఒక

తీవ్రమైన మానసిక మరియు నరాల ఒత్తిడి, దీనివల్ల ఆయనకు చెమట రక్తపు పెద్ద బిందువులుగా పడేలా చేసింది.

ప్రభువు ఆ విధంగా మానవ సానుభూతిని కోరుకోవడం ఆయన బలహీనతకు సంకేతం ఏమీ కాదు. ఆయనది నొప్పికి, అవమానానికి మరియు నష్టానికి చలించని మొరటైన, నిబ్బరమైన స్వభావం కాదు; అలాగే ఆయనతో సహవాసం చేసేవారు ఆయన మహిమాన్వితమైన పరిపూర్ణత కంటే ఎంతో తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, మానవ సహవాసానికి దూరంగా ఉండే గర్వపూరితమైన, స్వార్థపూరితమైన స్వభావం కూడా ఆయనది కాదు. ఆయన దీన స్థితిలో ఉన్న మనుష్యుల పట్ల దయతో కనికరం చూపారు, మరియు వారిని ఎంతగానో ప్రేమించబడిన సహోదరులుగా గౌరవించారు, వారిని చూసి (సహోదరులుగా పిలవడానికి) ఆయన సిగ్గుపడలేదు. ఆయనది ఒక శుద్ధమైన స్వభావం, సుందరమైనది, పవిత్రమైనది మరియు ఉత్తమమైన ప్రతిదానిని లోతుగా అభినందించే స్వభావం; మరియు, అదే విధంగా, వాటికి విరుద్ధమైన ప్రతిదాని వలన కలిగే బాధను కూడా తీవ్రంగా అనుభవించేంత సున్నితమైన మనస్సు ఆయనకు ఉంది. మానవ పతనం (degradation) మరియు మానవ వేదన (woe) ఆయన భూసంబంధమైన జీవితమంతా నిరంతరం ఆయనపై తీవ్రమైన భారంగా ఉండి ఉండాలి. కానీ, ఈ భయంకరమైన గడియలో, సమస్త లోకమునకు చెందిన అన్ని దుఃఖాలు మరియు భారాలు ఆయన భుజాలపై మోపబడ్డాయి, మరియు ఆయన స్వయంగా ఒక పాపి అయినట్లుగా శ్రమ అనుభవించవలసి వచ్చింది—మరణాన్ని, జీవ అస్తిత్వ నిర్మూలనను లేదా ఉనికి నాశనాన్ని (extinction of being) అనుభవించవలసి వచ్చింది, పునరుత్థానం కోసం కేవలం తండ్రి కృపపైనే ఆధారం పెట్టుకొన్నాడు. ఈ ఒక్క గడియలోనే, మరణం గురించిన మానసిక అవగాహన, శారీరక తీవ్రమైన వేదన మరియు అవమానం, భయంకరమైన

మరణంలోని క్రూరత్వం మరియు హింస మాత్రమే కాకుండా, తన ప్రియమైన శిష్యులు కూడా భయానికి మరియు దిగ్భ్రాంతికి లోనై తనను విడిచిపెట్టి వెళ్ళిపోయినప్పుడు అనుభవించవలసిన ఒంటరితనం; మరియు (ఇస్కారియోతు) యూదా యొక్క సరిదిద్దలేని తీరని నష్టం గురించిన దుఃఖభరితమైన ఆలోచనలు, అలాగే "తన సొంత" ప్రజలైన యూదుల జాతి యొక్క ప్రవర్తన గురించిన వేదనలు కూడా వచ్చి చేరాయి. ఆ ప్రజలు ఆయనను తిరస్కరించి, "ఆయన రక్తం మా మీద మరియు మా పిల్లల మీద ఉండును గాక" అని చెబుతూ, ఆయన రక్తం యొక్క ప్రతీకారాన్ని తమ తలలపైకి తెచ్చుకోబోతున్నారు. దీని పర్యవసానంగా త్వరలో వారిని ముంచెత్తబోయే భయంకరమైన విపత్తులను ఆయన ముందుగానే ఊహించారు. ఆపై, తన త్యాగం ద్వారా పాపం మరియు మరణం నుండి వారికి విమోచన కలిగే వరకు వేదనతో మూలుగుతూ, ప్రసవ వేదన పడుతున్న యావత్ ప్రపంచం యొక్క అపరాధ పతనం, ఆయనపై ఒక బాధ్యతా భారాన్ని కలిగించింది, దానిని మనం కేవలం ఇంచుమించుగా ఊహించగలమే తప్ప, పూర్తిగా అర్థం చేసుకోలేము. మరియు వీటన్నింటికీ అదనంగా, ప్రాయశ్చిత్త దినం యొక్క సాదృశ్యబలిలోని* (the typical sacrifice of the day of atonement)* నమూనా ప్రకారం, బలికి సంబంధించిన ధర్మశాస్త్రంలోని ప్రతి చిన్న అంశం కూడా సంపూర్ణంగా లేదా ఖచ్చితంగా నెరవేర్చబడాలనే వాస్తవం ఆయనకు తెలిసి ఉంది. ఒకవేళ అతను ఆ పనిలో ఏ విషయంలోనైనా విఫలమైతే, అతనికి మరియు మానవాళికి కూడా అంతా నష్టమే జరుగుతుంది. పరిపూర్ణ మానవుడైనప్పటికీ, ఎంత పరిపూర్ణమైన శరీరం అయినా, ఆ పనికి సరిపోదని అతను గ్రహించాడు.


---

* టేబర్నాకిల్ షాడోస్ (ప్రత్యక్ష గుడారము యొక్క ఛాయలు), పేజీ T39 (ఆంగ్లం) చూడండి.

ఆ భయంకరమైన గడియలో— చీకటి అలుముకున్న రాత్రిలో, ఒంటరిగా మరియు రక్షణలేని స్థితిలో— తనను అప్పగించేవాడి (ద్రోహి) రాక కోసం మరియు సాతాను శక్తినంతా కూడగట్టుకుని ద్వేషంతో ఉన్మాదులైన హింసించేవారి సంకల్పం నెరవేరబోతున్నదని ఎదురు చూస్తూ ఉన్నప్పుడు, మన ప్రభువు యొక్క మనోధైర్యం మీద ఎంతటి భారమైన బాధ్యత ఆధారపడి ఉంది! అయ్యో, ప్రపంచం యొక్క మరియు తన యొక్క విధి (destinies) త్రాసులో ఎంతలా ఊగిసలాడుతున్నట్లు (tremble) అనిపించాయో కదా! దైవిక సహాయం లేకుండా అటువంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి పరిపూర్ణమైన మానవ స్వభావం కూడా సరిపోదు, అందువల్లనే ఆయన, మరణం నుండి పునరుత్థానం ద్వారా తనను రక్షించగలవానికి, బిగ్గరగా ఏడుస్తూ, కన్నీళ్లతో ప్రార్థనలను మరియు విన్నపాలను సమర్పించాడు. యెషయా ప్రవక్త ద్వారా అవసరమైన ఓదార్పు అందించబడింది **(యెషయా 42:1,7)**, ఆయన ద్వారా యెహోవా ఇలా చెప్పాడు: "ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు, నేను ఏర్పరచుకొనిన వాడు, నా ప్రాణమునకు ప్రియుడు ... యెహోవానగు, నేనే, నీతివిషయములలో నిన్ను పిలిచి నీ చేయి పట్టుకొనియున్నాను, నిన్ను కాపాడి [పడిపోకుండా లేదా విఫలం కాకుండా], ప్రజల కొరకు నిబంధన గాను, అన్యజనులకు వెలుగు గాను నిన్ను నియమించియున్నాను ... ఆయన విఫలమవ్వడు లేదా నిరుత్సాహపడడు."

గెత్సేమనేలో భయంకరమైన మరియు వేధనకరమైన (fearful ordeal) పరీక్ష, ఆయన ఓర్పును (endurance) దాదాపు దాని అత్యున్నత స్థాయి వరకు ఒత్తిడికి గురి అయినప్పుడు, ఆయన ప్రార్థన కేవలం, " సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగి పోనిమ్ము,

అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను." **(మత్తయి 26:39)** అని మాత్రమే ఉన్నది. అప్పుడు, ఆ గిన్నె ఆయన యొద్ద నుండి తొలగిపోనప్పటికీ లేదా తొలగిపోలేదు కానీ, ఒక దేవదూత వచ్చి ఆయనకు పరిచర్య చేసెను. అది ఎలాగో మనకు తెలియదు, కానీ బహుశా రాబోయే మహిమకు సంబంధించిన విలువైన వాగ్దానాలు మరియు ప్రవచన చిత్రాలు (the precious promises and



prophetic pictures) ఆయన మనస్సును ఉత్తేజపరడం ద్వారా కావచ్చు, ఎందుకంటే ఆయన ప్రాణం మీద దట్టమైన చీకటి కమ్ముకొని, నిరీక్షణను దూరం చేస్తూ, " మరణం కలుగునంతగా" మిక్కిలి గొప్ప దుఃఖాన్ని కలిగించిన ఈ గడియలో, ఆయనను ఆ విధంగా ఓదార్చడానికి ఆయన శిష్యులలో ఎవరికీ తగినంత అవగాహన లేదు. ఆహా, అది యెహోవా హస్తము ఆయనను (యేసును) ఆదుకోవడమే, ఆయన (దేవుని) పరిశుద్ధ నామానికి స్తుతి కలుగును గాక! ఆయన (దేవుని) వాగ్దానం ప్రకారం, ఆయన (యేసు) విఫలమవకుండా మరియు నిరుత్సాహపడకుండా ఉండేలా ఆయన (దేవుడు) అలా చేశాడు.

ఆ దీవెనకరమైన పరిచర్య యొక్క ఫలితం తిరిగి బలపడిన ధైర్యం, ఇది ఎంతో లోతైన ప్రశంసను పొందుతుంది. అది నొప్పికి, అవమానానికి

మరియు నష్టానికి చలించని లేదా నిబ్బరమైన అశ్రద్ధ నుండి పుట్టిన ధైర్యం కాదు, కానీ దైవిక వాగ్దానాలు మరియు శక్తి అనే తెర లోపల బలంగా లంగరు వేయబడిన విశ్వాసం నుండి పుట్టిన ధైర్యం. సత్యం మరియు నీతి యొక్క మహిమాన్విత విజయంపై తన విశ్వాస నేత్రమును ఉంచి, తన ఆత్మ పడిన ప్రయాసను చూచి ఆయన సంతృప్తి చెందాలి—విమోచించబడిన ప్రపంచం యొక్క నిత్య ఆనందం మరియు ఆశీర్వాదంతో, తండ్రి ఆశీర్వాదం యొక్క స్వాగతం మరియు ఐశ్వర్యంతో, పరలోకమందును మరియు భూమిమీదను ఉన్న ప్రతి నమ్మకమైన ప్రాణి యొక్క ప్రేమ మరియు కృతజ్ఞతతో సంతృప్తి చెందాలి— అవును, అంతము వరకు విశ్వాసం మరియు నమ్మకమైన సహనం యొక్క ప్రతిఫలాలను గ్రహించే భావనతో ఓదార్చబడి మరియు ప్రోత్సహించబడి, అతను ఇప్పుడు ప్రశాంతంగా మరియు ధైర్యంగా శత్రువును ఎదుర్కొవడానికి బయలుదేరాడు. అవును, ఆయన జయించిన విజయం ఇదే, అది ఆయన విశ్వాసమే, అలాగే మనం కూడా జయించవలసి ఉంది.

గెత్సేమనేలో కలిగిన భయంకరమైన ముందస్తు ఆందోళనల (dreadful forebodings) వాస్తవికత ఇప్పుడు ప్రారంభమైంది. ఆయన (ఇస్కారియోతు) యూదాను మరియు రోమా సైనికులను ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఆయన ప్రశాంతమైన, హుందాతో కూడిన మనోధైర్యాన్ని మరియు వారిపై దాని ప్రభావాన్ని గమనించండి. ఈ అద్భుతమైన మనిషి యొక్క గొప్పతనానికి మరియు గౌరవనీయమైన స్వభావానికి వారు ఎంతగానో ప్రభావితమయ్యారంటే, ఆయన స్వచ్ఛందంగా తనను తాను వారి చేతులకు అప్పగించుకోకపోతే వారు ఆయనను పట్టుకోగలిగేవారు కాదు. దిక్కుతోచని స్థితిలో, అలసిపోయిన శిష్యుల పట్ల ఆయన చూపిన దయతో కూడిన శ్రద్ధను మరియు వారి పట్ల

ఆయనకున్న ప్రేమపూర్వకమైన సాకును గమనించండి, "ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము," **(మత్తయి 26:41)** మరియు ఆయన ఖైదు అయ్యే సమయంలో ఆ రోమా సైనికులను కోరిన విన్నపాన్ని గమనించండి; వారు (శిష్యులు) తమ దారిన తాము వెళ్ళడానికి అనుమతించబడాలని **(యోహాను 18:8)**, ఆ విధంగా, వారు తన హింసల్లో పాలుపంచుకోకుండా తప్పించుకోవాలని ఆయన కోరారు. ఆ విధంగా, శోధన లేదా విచారణ మరియు పరిహాసమంతటిలో, మరియు చివరకు సిలువ మరణం వరకు కూడా, ఇతరుల క్షేమం పట్ల ఆయనకున్న ధైర్యం మరియు శ్రద్ధ ఎన్నడూ విఫలం కాలేదు.

మనం మన ప్రభువును అంతటి క్లిష్టమైన పరీక్షలో చూస్తున్నప్పుడు, మరియు యెహోవా హస్తము ఆయనను ఎలా ఆదుకుందో గమనిస్తున్నప్పుడు, ఆయన అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నిస్తున్న వారందరి విశ్వాసాన్ని అది బలపరచును గాక; ఆయన వారితో ఇలా చెబుతున్నారు, ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాను: మరియు లోకమును జయించిన విజయము మన విశ్వాసమే **(యోహాను 16:33; 1 యోహాను 5:4)**. యెహోవా అయిన ప్రభువు, క్రీస్తు శరీరం యొక్క "పాదాలు" ఎప్పుడైనా రాయికి తగలకుండా (ఏదైనా తీవ్రమైన శోధన, వారికి భరించలేనంత భారంగా మారకుండా) వాటిని పైకి ఎత్తి పట్టుకోవడానికి తన దూతలను నియమించలేదా? **(కీర్తనలు 91:11,12)**. అవును, ఆయన హస్తము శిరస్సైన మన ప్రభువైన యేసును ఎంత నిశ్చయముగా ఆదుకుందో, అంతే నిశ్చయముగా ఆయన పాదములను కూడా ఎత్తి పట్టుకుంటాడు. "చిన్నమందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది" **(లూకా 12:32)** అయితే, మీరు అనేక శ్రమల గుండా దానిలో ప్రవేశిస్తారు.

దేవదూతలందరూ రక్షణకు వారసులు కాబోయే వారికి పరిచర్య చేయడానికి పంపబడిన పరిచారక ఆత్మలై ఉన్నారు. వారి పరిచర్య మనకు కనబడనప్పటికీ, అది అవాస్తవమేమీ కాదు, కానీ మేలు చేయడానికి శక్తివంతమైనవి. క్రీస్తు శరీరములోని మన తోటి సభ్యులు కూడా ఒకరికొకరు ప్రభువు యొక్క చురుకైన దూతలుగా ఉంటూ, ఆ విధంగా పాదములను ఎత్తి పట్టుకొనే ఆధిక్యతను ఒకరినొకరు పంచుకుంటున్నారు.



అయితే అవసరమైన సమయంలో ఈ సహాయాన్ని పొందాలంటే మనం దానిని అర్థించాలి (invoke). ప్రతి రోజూ మరియు ప్రతి గంటా నిజంగా అవసరమైన సమయమే; అందుకే మనం ప్రార్థనా పూర్వకమైన వాతావరణంలో జీవించాల్సిన అవసరం ఉంది—అనగా ఎడతెగక ప్రార్థించాలి. ప్రభువే తన చురుకైన జీవితంలోని నిమగ్నమైన (busy) దృశ్యాల నుండి తరచుగా విశ్రాంతిని కోరుకుంటూ, దేవునితో **ఒంటరిగా** గడపడానికి, ఆ ప్రేమపూర్వక సానుభూతి యొక్క సన్నిహిత బంధాన్ని స్థిరంగా ఉంచుకోవడానికి ప్రయత్నించినట్లయితే, నిశ్చయముగా మనం అలా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది; మరియు అలా చేయడం ద్వారా మనం ఎల్లప్పుడూ అవసరమైన సమయంలో సహాయపడే కృపను పొందుతాము. తీవ్రమైన శోధనల సమయాల్లో, మన ప్రియ ప్రభువు విషయంలో జరిగినట్లుగానే, ఆత్మపై చీకటి దట్టంగా ఎంతగానో ఆవరించవచ్చంటే, అది నిరీక్షణ అనే నక్షత్రాలను

కూడా దాదాపుగా కనుమరుగు చేసేంతగా ఉంటుంది; అయినప్పటికీ, ప్రభువు వలె మనం కూడా యెహోవా యొక్క సర్వశక్తిమంతమైన బాహువును లేదా చేతిని పట్టుకుని, దీనత్వంతో "అయినను, నా చిత్తము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక" అని చెప్పినట్లయితే, ఆయన కృప ఎల్లప్పుడూ మనకు సరిపోతుంది; మరియు కీర్తనకారునితో కలిసి "నా శరీరము నా హృదయము క్షీణించిపోయినను దేవుడు నిత్యము నా హృదయమునకు ఆశ్రయ దుర్గమును స్వాస్థ్యమునై యున్నాడు." **(కీర్తన. 73:26)** అని మనం చెప్పగలము; మరియు ప్రభువుతో పాటు మన హృదయాలు — "నా తండ్రి, నాకు ఇచ్చిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?" అని స్పందిస్తాయి.

---------------------------

BIBLE STUDENTS
Food for New Creature